www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 3 ఆగస్టు 2024
5
పశ్చిమ గోదావరి

15న అన్నా క్యాంటీన్లు ప్రారంభం

ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ

ప్రజాశక్తి - తణుకు

ప్రతీ పేదవాడికి రూ.5లకే భోజనం అందించాలనే ఒక ఆశయంతో ఈనెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 183 అన్నా క్యాంటీన్‌లను ప్రారంభించడం జరుగుతుందని తణుకు ఎంఎల్ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం తణుకు పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద జరుగుతున్న పనులను రాధాకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి పట్టెడన్నం పెట్టాలని, నందమూరి తారకరామారావు ఆశయాలకనుగుణంగా గత టిడిపి పాలనలో ప్రారంభించిన అన్నా క్యాంటీన్‌ల ద్వారా రూ.5లకే భోజనం అందించడం జరిగిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి కక్షపూరిత ఆలోచనలతో అర్ధాంతరంగా అన్నా క్యాంటిన్‌లను మూసి వేసేశారన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

అన్నదాతకు అన్యాయం..!

నాట్లు వేసి 30 రోజుల దాటితేనే పంట నష్టం నమోదు

ప్రభుత్వ నిబంధనలతో ఏ రైతుకూ అందని పరిహారం

రెండు జిల్లాలో ప్రాథమిక అంచనా మేరకు 32 వేల ఎకరాల్లో నాట్లు మునక

1600 ఎకరాల్లో నారుమడులు పనికిరాని పరిస్థితి

ఎకరాకు రూ. పది నుంచి రూ.15 వేలు పెట్టుబడి

నారు దొరక్క, నాట్లు దెబ్బతిని దిక్కుతోచని స్థితిలో రైతులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

వరదలు, భారీ వర్షాలతో ఖరీఫ్ సాగు చిన్నాభిన్నంగా మారింది. వేలాది ఎకరాల్లో నాట్లు, నారుమడులు దెబ్బతిన్నాయి. కష్టకాలంలో ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిబంధనల పేరుతో అన్నదాతకు అన్యాయం చేసేందుకు పూనుకుంది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సీజన్‌లో విరుచుకుపడిన వరదలకు రెండు జిల్లాలో దాదాపు 32 వేల ఎకరాల్లో నాట్లు, 1600 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాల్లో తేలింది. అత్యధికంగా పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు లక్షా 20 వేల ఎకరాల్లో నాట్లు వేస్తే దాదాపు 30 వేల ఎకరాల్లో నాట్లు దెబ్బతిన్నాయి. పదివేల ఎకరాల్లో నారుమడులు వేస్తే 1,450 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్న పరిస్థితి నెలకొంది. ఏలూరు జిల్లాలో 1500 ఎకరాల్లో నాట్లు, 140 ఎకరాల్లో నారుమడులు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనాల్లో తేల్చారు. ఇవన్నీ

ఉంగుటూరు మండలంలో దెబ్బతిన్న నాట్లు

పూర్తిగా దెబ్బతిన్న పొలాలు మాత్రమే. 50 శాతంపైగా దెబ్బతిన్న నాట్లు, నారుమడులను లెక్కల్లోకి తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. వరద నీరు తగ్గడంతో పంట నష్ట పరిహారానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం జారీచేసిన ఆదేశాల ప్రకారం రెండు జిల్లాలో ఏ ఒక్క రైతుకూ నష్టపరిహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. దెబ్బతిన్న పంట పొలాలన్నీ నాట్లు దశలోనే ఉన్నాయి. నాట్లు ముమ్మురంగా సాగుతున్న తరుణంలో వరదలు విరుచుకుపడ్డాయి. పశ్చిమలోని తాడేపల్లిగూడెం మండలం తప్ప రెండు జిల్లాల్లో ఏ ఒక్క మండలంలోనూ నాట్లు నాటి 30 రోజులు దాటలేదు. నాట్లు నాటిన వారం, 15 రోజుల్లోనే మొత్తం దెబ్బతిన్నాయి. ఎకరాకు రూ.పది నుంచి రూ.15 వేల వరకూ రైతులు పెట్టుబడులు పెట్టారు. నాట్లు నాటేందుకు ఎకరాకు రూ.5,500, దమ్ముకు రూ.4,200, విత్తనాలకు రూ.800, గట్టులంకలు వేయడానికి, ఇతర ఖర్చులు మొత్తం తడిసిమోపడయ్యాయి. రెండు జిల్లాల్లో దాదాపు 32 వేల ఎకరాలు పొలాలు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. ఇంకా వేలాది ఎకరాల్లో నాట్లు 50శాతంపైగా దెబ్బతిన్నాయి. నారుమడులు ఎందుకూ పనికిరాకుండా పోయాయి. పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం అందుకు సిద్ధంగా లేదని తేట తెల్లమవుతోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాట్లు నాటి 30 రోజులు దాటకపోవడంతో పరిహారం అందే పరిస్థితి రెండు జిల్లాలోనూ లేకుండా పోయింది. నారుమడులు దెబ్బతిన్న రైతులకు మాత్రం 80 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పంట ఏ దశలో దెబ్బతిన్నా పరిహారం అందించాల్సిన ప్రభుత్వాలు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది.

మళ్లీ నారుమడులు వేసి నాట్లు వేయాలంటే అదనంగా మరో రూ.15 వేల వరకూ పెట్టుబడి పెట్టాలి. ఒకే సీజన్‌లో రెండు సార్లు రైతులు ఏవిధంగా పెట్టుబడి పెడతారో ప్రభుత్వం చెప్పాల్సి ఉంది. రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

బీమాపై నీలినీడలు

దెబ్బతిన్న పంటలకు సంబంధించి బీమా పరిహారం సైతం అందే పరిస్థితి లేకుండా పోయింది. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించి టిడిపి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ విధివిధానాలు ప్రకటించలేదు. దీంతో రైతులకు సంబంధించి బీమా ప్రీమియం చెల్లించిన పరిస్థితి లేకుండా పోయింది. దీంతో బీమా పరిహారం అందదని తెలుస్తోంది. బీమా అందజేతకు సంబంధించి ఉన్న నిబంధనలు సైతం రైతులకు అడ్డంకిగా మారినట్లు చెబుతున్నారు. ఏవిధంగా చూసినా ఖరీఫ్‌లో దెబ్బతిన్న పంటలకు సంబంధించిన పరిహారం రైతులకు అందే అవకాశం కనిపించడం లేదు. నిబంధనలతో సంబంధం లేకుండా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వమే పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం ఏవిధంగా ముందుకు సాగుతుందో చూడాల్సి ఉంది.

దెబ్బతిన్న పొలాలను చూసి ఏం చేయాలో అర్థం కావడం లేదు..

వెలగలేటి మోహనరావు, కౌలురైతు, బువ్వనపల్లి, నిడమర్రు మండలం

మాది నిడమర్రు మండలం బువ్వనపల్లి గ్రామం. గ్రామంలో రెండెకరాలు, పక్క గ్రామం మందలపర్రులో మూడెకరాలు కౌలుకు తీసుకుని ఖరీఫ్‌లో సాగుచేశాను. ఐదెకరాల పొలంలోనూ నాట్లు వేశాను. కాపారం కాలువకు గండిపడడంతో బువ్వనపల్లిలో రెండెకరాలు మునిగిపోయింది. ఎకరాకు రూ.11 వేలు చొప్పున రూ.22 వేలు పెట్టుబడి పెట్టాను. మందలపర్రు పొలంలో నాట్లు 50 శాతం వరకూ దెబ్బతిన్నాయి. మళ్లీ నాటేందుకు నారు దొరకడం లేదు. నారుకోసం తిరుగుతున్నా దొరకడం లేదు. అధికారులెవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నాను.'

తూడు తొలగింపు పనులు పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని డ్రెయిన్లలో రూ.5.92 కోట్ల వ్యయంతో చేపట్టిన 35 తూడు తొలగింపు పనులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో కలెక్టర్ నాగరాణి డ్రెయినేజీ డివిజన్ ఇంజినీరింగ్ అధికారులతో సమావేశమై తూడు తొలగింపు పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఇటీవల జిల్లాలో అధిక వర్షాలు, వరదల కారణంగా పంట పొలాలు, నివాస ప్రాంతాలు పెద్ద ఎత్తున ముంపునకు గురయ్యాయన్నారు. ఇటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా నీటి పారుదల సాఫీగా సాగేలా డ్రెయిన్లలో తూడు తొలగింపు పనులను విమర్శలకు తావులేని విధంగా, కంటికి కనిపించేంత స్పష్టంగా నిర్వహించాలన్నారు. మరో 64 పూడికతీత పనులకు గాను రూ.3.02 కోట్లు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. గునుపూడి సౌత్ డ్రెయిన్ కారణంగా తాడేరు చుట్టుపక్కల ప్రాంతంలోని సుమారు రెండు వందల ఎకరాల మేర నీరు చేరుతోందని, పొలిమేరతిప్ప మీడియం డ్రెయిన్ కారణంగా బ్యాక్ వాటర్ వల్ల సుమారు 500 ఎకరాల్లో నీరు చేరుతుందని, ఉప్పుటేరు

మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

- చిన్న కాపవరం వద్ద ఉప్పుటేరు ప్రారంభం వద్ద నీటి ప్రవాహానికి కిక్కిస అడ్డు తగులుతోందని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అలాగే ఆకివీడు, దుంపగడప గ్రామం వద్ద రైల్వే లైన్ కింద నిర్మించిన కల్వర్టులో పైపులు, మట్టిదిబ్బ తొలగించకపోవడంతో తూడు, తుక్కు అడ్డంపడి నీటి ప్రవాహానికి ఇబ్బంది కలుగుతోందని, ఈ విషయమై రైల్వే అధికారులతో మాట్లాడాలని ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గునుపూడి సౌత్ డ్రెయిన్, పొలిమేర తిప్ప మీడియం డ్రెయిన్, ఉప్పుటేరు కిక్కిస తొలగింపు పనులకు ప్రతిపాదనలను సమర్పించాలని, వెంటనే నిధులు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డ్రెయినేజీ ఇఇ సుబ్రహ్మణ్యేశ్వరరావు, డిఇలు జి.వినోద్ చంద్ర, కె.వరప్రసాద్, ఎఇఇలు పి.వెంకటేశ్వరరావు, ఖాదర్‌వలీ పాల్గొన్నారు.

ప్రకాష్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ వద్ద స్థానికుల నిరసన

ప్రజాశక్తి - భీమవరం

భీమవరంలోని గాంధీనగర్, ప్రకాష్‌నగర్‌లో సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిరసన తెలిపారు. అనంతరం వారు కలెక్టర్ నాగరాణిని కలిసి సమస్యలను వివరించారు. దీనిపై స్పందించి కలెక్టర్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ నాయకులు ఎం.వైకుంఠరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 76 ఏళ్లు దాటినా ఇంతవరకూ ఎస్‌టిలకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారని, వారి ఓట్లతో గద్దెనెక్కి ఎస్‌టిల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే దళితులు సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు చల్లబోయిన వెంకటేశ్వరరావు, సంజీవరావు, దుర్గారావు, యాకాబు యోహాను పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ప్రకాష్‌నగర్ వాసులు

రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - పెనుమంట్ర

మండలంలోని పెనుమంట్ర, మాముడూరు, పొలమూరు, సోమరాజు ఇంద్రపర్రు తదితర గ్రామాల్లో సుమారు 2 వేల ఎకరాల్లోని వ్యవసాయ భూముల్లో అధిక వర్షాలు, ముంపు కారణంగా వరికి నష్టం కలిగినట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. శుక్రవారం స్థానిక కౌలు రైతులతో ఆయా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడారు. అనేక చోట్ల నాట్లు, నారుమడులు పాడయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పంటల నష్టం గురించి గానీ, రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల విషయమై ఎటువంటి ప్రకటనా చేయకపోవడం దారుణమన్నారు. రైతులకు అవసరమైన వరి నారు ఇతర ప్రాంతాల నుంచి సరఫరా చేసే ప్రయత్నం చేపట్టాలన్నారు. అవసరమైన ఎరువులు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. రైతులకు దమ్ము, ఊడ్పు, విత్తనాల ఖర్చు నష్టపరిహారంగా రూ.7,000 చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సార్వాసాగుకు ఆలస్యం లేకుండా కౌలు, చిన్న సన్నకారు రైతుల విషయంలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.గోపాలన్, నేతలు, రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

పాడైన నాట్లను పరిశీలించి మాట్లాడుతున్న బలరాం

వరద తగ్గినా.. తప్పని తిప్పలు

ప్రజాశక్తి - ఆచంట

వశిష్ట గోదావరి శాంతించడంతో శుక్రవారం నాటికి నీరు తగ్గింది. దీంతో అధికార యంత్రాంగంతో పాటు లంకగ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ముంపుబారిన పడిన పుచ్చలంక, మర్రిమూల, అయోధ్యలంక, భీమలాపురం, కాపులపాలెం, కోడేరు, పల్లిపాలెం, పెదమల్లం ఆనగార్లంకలు తేరుకుంటున్నాయి. పెదమల్లం, కోడేరు భీమలాపురం ఘాట్‌ల వద్ద వరదతగ్గింది. అయితే లంక గ్రామాలకు ఇంకా అధికారం యంత్రాంగం రాకపోకలను పునరుద్ధరించలేదు. ఈ నేపథ్యంలో అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. స్పెషల్ ఆఫీసర్ పిచ్చయ్య, ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అయితే వరద తగ్గినా రహదారులపై పెద్ద ఎత్తున బురద పేరుకుపోయింది. దీంతో లంకగ్రామాల వాసులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. పశువులకు అంటువ్యాధులు ప్రబలకుండా పశు వైద్య సిబ్బంది టీకాలు వేస్తున్నారు.

కనకాయలంక కాజ్ వే వద్ద పడవలో వెళ్తున్న గ్రామస్తులు

కనకాయలంక ప్రజలకు తప్పని పడవ ప్రయాణం

యలమంచిలి : మండలంలోని కనకాయలంక ప్రజలకు మరో రెండు రోజుల పాటు పడవ ప్రయాణం తప్పేటట్లు లేదు. ఈ గ్రామం యలమంచిలి మండలానికి చెందినప్పటికీ గోదావరికి ఆవల వైపు అంబేద్కర్ కోనసీమ జిల్లా చాకలిపాలెం ఏటిగట్టుకు సమీపంలో చేరి ఉంటుంది. పశ్చిమగోదావరి జిల్లా వైపు గోదావరి కోనసీమ జిల్లా వైపు కూడా పాయ ఉంటుంది. ఈ గ్రామానికి చెందినవారు మండల కేంద్రానికి వెళ్లాలంటే గోదావరి దాటి దొడ్డిపట్ల రేవుకు వెళ్లడం మినహా ఇంక ఏ అవసరం ఉన్నా దగ్గరలోని గోదావరి పాయపై ఉన్న కాజ్‌వే దాటి కోనసీమ జిల్లాకు వెళ్తుంటారు. ప్రస్తుతం వరద నుంచి మిగతా లంక గ్రామాలన్నీ పూర్తిగా తేరుకున్నా కనకాయలంక కాజ్‌వేపై ఇంకా వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, అంబాజీపేట, జగ్గన్నపేట, రాజోలు, గన్నవరం ప్రాంతాల్లో చదువుకునే విద్యార్థులు, స్థానికులు పడవలను ఆశ్రయించక తప్పని పరిస్థితి.

పశువుల దాణాను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి మురళీకృష్ణ

ప్రజాశక్తి - ఆచంట

పరిశుభ్రమైన నీరు పెట్టడం, పశువుల పాకలు పొడిగా ఉండేటట్లు చూసుకోవడం ద్వారా పశువుల్లో తరచుగా వచ్చే వ్యాధులను నివారించుకోవచ్చు అని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ మురళీకృష్ణ అన్నారు. గోదావరికి ఇటీవల సంభవించిన వరదల కారణంగా లంక గ్రామాల్లో పశువులకు మేత లేక ఆర్థాకలితో అలమటిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ స్పందించి 40 టన్నుల పశు దాణాను శుక్రవారం పెదమల్లం పంచాయతీ పరిధి ఆనగార్లంక, పెదమల్లం లంక, కోడేరు పంచాయతీ పరిధి పల్లిపాలెం, అయోధ్య లంక, భీమలాపురం కాపులపాలెం గ్రామాల్లో ఉన్న పశువులకు ప్రభుత్వపరంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల కారణంగా పశువులకు తరచుగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యాక్సిన్ అందుబాటులో ఉంచామని, ఇప్పటికే లంక గ్రామాల్లో పశువులన్నింటికీ వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు ఆయన వివరించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పశువుల పాకల్లో తరచూ పొడుసున్నం చల్లుకుంటే అంటువ్యాధులను నివారించుకోవచ్చు అన్నారు. పశువులు ఈనిన వారానికి నట్టల నివారణ మందులు వేయాలని, కాలుష్యం ఇంజక్షన్‌ను ఆరు నెలలకు ఒకసారి చేయిస్తే రోజుకు అదనంగా లీటరు పాలు దిగుబడి పెరుగుతుందన్నారు. ప్రభుత్వం ఉచితంగా అందజేసిన దాణాను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డిడిఐ కె.సుధాకర్, పోడూరు ఎడిపి, జైకర్ జాన్సన్ మండల పశు వైద్యాధికారి ఎల్.ఫణి కుమార్ పాల్గొన్నారు.

అయోధ్య లంకలో పాడి రైతులకు పశువుల దాణాను అందజేస్తున్న వైద్యాధికారులు

యానాదులకు మెరుగైన జీవన విధానం కల్పించాలి

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని యానాది కుటుంబాలకు మెరుగైన జీవన విధానం కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి హౌసింగ్, మున్సిపల్ కమిషనర్లతో సమావేశమై జిల్లాలోని యానాది కుటుంబాలకు మెరుగైన జీవన విధానాన్ని కల్పించేందుకు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యానాదులు ఎక్కడ నివసిస్తున్నా వారిని గుర్తించి గృహాలు లేని వారికి నమోదు చేయాలన్నారు. గురువారం భీమవరం లెప్రసీ కాలనీలో స్వయంగా పర్యటించడం జరిగిందన్నారు. గృహాలలో నివసిస్తున్న వారి గృహాల మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలను తయారుచేసి అందజేయాలన్నారు. ఇంకా ఇళ్లు లేని వారిని గుర్తించి నమోదు చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మరుగు దొడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తాడేపల్లిగూడెంలోని జగన్నాథపురం, పాలకోడేరులోని మోగల్లు, వీరవాసరం ఎస్‌టి కాలనీ ప్రాంతాల్లో ఉన్న యానాది కుటుంబాలను గుర్తించి ఇప్పటి వరకూ ఇళ్లు పొందని వారిని నమోదు చేయాలన్నారు. వారి పిల్లలు అంగన్వాడీ, పాఠశాలలో చేర్పించి చదువుకునేలా శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా విశ్వకర్మ యోజన : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంను అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ నాగరాణి పిఎం విశ్వకర్మ పథకంపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన యానాది, ఎరుకల, ఎస్‌టి వర్గాలకు ప్రయోజనం చేకూరేలా వారిని గుర్తించి దరఖాస్తు చేయించాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ జిల్లాలో ఎంతమంది శిక్షణ పొందారని, ఎంతమందికి బ్యాంకు రుణాలు మంజూరయ్యాయోనాని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి మంగపతి రావు, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి సిహెచ్.అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి విక్టర్, భీమవరం డిఎల్‌డిఒ అప్పారావు పాల్గొన్నారు.

పాలకొలు సిఐగా రజనీ కుమార్

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పట్టణ సి గా కోలా రజనీ కుమార్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం పెనుగొండ సిఐగా పనిచేస్తున్నారు. గతంలో కూడా ఆయన పాలకొల్లు పట్టణ సిఐగా పనిచేశారు. వివాదాలు లేని మంచి పోలీసు ఆఫీసర్‌గా పేరు ఉంది. ఇక్కడ పట్టణ సిఐగా పనిచేస్తున్న డి.మంగాదేవికి తూర్పుగోదావరి జిల్లా కేటాయించారు. అయితే ఏ ప్రాంతం అనేది ఇంకా కేటాయించలేదు.

పాలకొల్లు రూరల్ సిఐగా జి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం భీమవరం టూ టౌన్ సిఐగా పనిచేస్తున్నారు. ఇక్కడ రూరల్ సిఐగా పనిచేస్తున్న కూడుపూడి సతీష్‌ను ఏలూరు విఆర్‌కు పంపారు. పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా జిల్లాల్లో మొత్తం 41 మంది సిఐలను ఏలూరు రేంజ్ ఐజీ బదిలీ చేశారు.

30శాతం ఐఆర్ ప్రకటించాలి

యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభద్రం

నరసాపురం: రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి ఇచ్చేలోపు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రాంభద్రం అన్నారు. నరసాపురం పట్టణంలో ఎస్ఆర్ పోలిశెట్టి టీచర్స్ హోమ్‌లో ఆఫీస్ బేరర్స్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు ఎన్‌వి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎం.మార్కండేయులు, జిల్లా కార్యదర్శి పి.కృష్ణకుమారి పాల్గొని మాట్లాడారు. అనంతరం సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభద్రం మాట్లాడుతూ కొత్త డిఎస్‌సి జరిపి పోస్టింగ్స్ ఇచ్చేలోపు ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలలో పాఠశాలకు మిగులు ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని, లేనిపక్షంలో విద్యా వాలంటీర్స్‌ను నియమించాలన్నారు. జడ్‌పి పిఎఫ్ బ్యాలెన్స్ షీట్స్ 2019 ఉపాధ్యాయులకు ఇవ్వడం లేదని, వెంటనే వాటిని ఉపాధ్యాయులకు ఇవ్వాలని అన్నారు. 3, 4, 5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేసిన విద్యార్థులను తిరిగి వెనుకకు పంపాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎస్.అజయ్ కుమార్, మండల కార్యదర్శులు పి.శాంసన్, జిఆర్.సునీల్ కుమార్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రాంభద్రం

ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలి

ఇరిగేషన్ ఎస్ఇని కోరిన ఎంఎల్ఎ బొలిశెట్టి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

మండలంలోని నవాబుపాలెం, కొత్తూరు, ఆరుగొలను గ్రామాల ఆయకట్టు వర్షపు నీటితో నేటికీ ముంపులోనే ఉందని, ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ ఎఇని తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద నవాబుపాలెం సర్పంచి మద్దుకూరి ధనరాజు, కృష్ణయ్యపాలెం సర్పంచి బేతపూడి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాదులతో కలిసి రైతులు వారి సమస్యను ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల అవతల గట్టున రైల్వేట్రాక్, ఇవతల ఏలూరు కెనాల్ నీటిమట్టం ఎక్కువగా ఉండటం వల్ల వర్షపు నీరు చేలలోంచి బయటకు వెళ్లడం లేదని, దీనివల్ల 20 రోజులుగా పంట ముంపులోనే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ వెంటనే ఏలూరు కాలువ నీటిమట్టం తగ్గించాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఎప్పుడు వర్షాలు కురిసినా ఇదే పరిస్థితి పునరావృతం అవుతుందని, దీనిపై శాశ్వత చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు వేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ సిహెచ్.ధనలక్ష్మి

ఆచంట: ఇటీవల ఎడతెరిపిలేని వర్షాలు, వరదల కారణంగా ముంపుకు గురైన ప్రాంతాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పర్యవేక్షణాధికారి డాక్టర్ సిహెచ్.ధనలక్ష్మి అన్నారు. వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వరద ముంపునకు గురైన ప్రాంతాలలో ఉన్న మెడికల్ క్యాంపులను ఆమె శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా వల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పరిసర ప్రాంతాలలోని వద్దిపర్రు, భీమలాపురం మెడికల్ క్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపుకు గురైన పరిసరాలలోని నీటి కాలుష్యం, అంటువ్యాధులకు తీసుకోవాల్సిన చర్యలను ప్రజలకు వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో జ్వరాలు, దగ్గు, రొంప, తలనొప్పి వంటి రోగాలు వస్తాయని, ప్రజలు భయపడకుండా పారాసిటమాల్ టాబ్లెట్ వేసుకుంటే సరిపోతుందని అన్నారు. కార్యక్రమంలో వల్లూరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణు బాబు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తు బాధ్యత మాదే : ఎంఎల్ఎ బొలిశెట్టి

తాడేపల్లిగూడెం: ఎన్నో ఆశలతో చదువుకునేందుకు వచ్చిన విద్యార్థులకు కనీస మౌలిక వసతులు, పుస్తకాలు అందించి రాబోయే రోజుల్లో వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తాడేపల్లిగూడెం ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. శుక్రవారం తాడేపల్లిగూడెం జూనియర్ కళాశాల, పెంటపాడు జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సానుకూల దృక్పథంతో విద్యాభ్యాసం చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. వారు ఏ లక్ష్యాలతో విద్యాభ్యాసం ప్రారంభించారనే విషయాన్ని తరచూ గుర్తు చేసుకోవాలన్నారు. అన్ని రకాలుగా విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో విద్యార్థులకు ఎన్నికలు

తాడేపల్లిగూడెం: శ్రీచైతన్య పాఠశాల యందు గురువారం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. ముందుగా ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ప్రకటన, నామినేషన్ ప్రక్రియ, ఉపసంహరణ, ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం వాటి ఫలితాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ వెల్లడించారు. మొత్తం 10 విభాగాలకు ఎన్నికలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాల్యం నుంచే దేశంలో జరిగే సార్వత్రిక ఎన్నికలను, వాటి నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని, భవిష్యత్తులో భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఈ ఎన్నికలు సహకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలియజేశారు. పాఠశాల డీన్ నాగార్జున, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ ఈ ఎన్నికల ప్రక్రియను ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో నిర్వహించారు. అనంతరం విజేతలకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

తెలంగాణాలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణపై హర్షం

పెనుమంట్ర : తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునరుద్ధరణ చేయడం పట్ల రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బి.రవీంద్ర రాజు, ఎం.అప్పలనాయుడు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామస్థాయిలో మూల స్తంభాలైన విఆర్ఒ, విఆర్ఎ వ్యవస్థని రద్దు చేయడంతో, మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో మరలా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే విఆర్ఒ, విఆర్ఎ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మేరకు, అసెంబ్లీలో తెలంగాణలో 10,954 గ్రామాల్లో జూనియర్ రెవెన్యూ ఆఫీసర్లను నియమించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శుభ సూచకం అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

'వర్గీకరణ పేరుతో విడదీయడం తగదు'

వీరవాసరం: వర్గీకరణ పేరుతో మాల, మాదిగలను విడదీయడం తగదని మాలమహానాడు మండల అధ్యక్షుడు తాడి రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అగ్రవర్ణాల రాజకీయ పార్టీలు కాలం చెల్లిన ఎస్‌సి వర్గీకరణతో అన్నదమ్ములాంటి మాల, మాదిగల మధ్యచిచ్చుపెట్టే వర్గీకరణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలన్నారు. అగ్రవర్ణాల రాజకీయ స్వార్థానికి, వారి స్వార్థ ప్రయోజనాలకు దళితులను విడదీయాలని చూస్తున్నారన్నారు. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రాలలో ఎస్‌సి వర్గీకరణ చేసే హక్కులేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు.

డయేరియాపై అవగాహన

గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల అన్ని సచివాలయాల వద్ద శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు ఆహార విషయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఎన్ఎం ఎం.రమాదేవి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

వాసవీలో నిహారిక సందడి

తాడేపల్లిగూడెం: పెద్ద తాడేపల్లి వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం మెగా డాటర్ కొణిదల నిహారిక సందడి చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలోని విద్యార్థులతో సావిత్రి పేటకు చెందిన ఈద వంశీ దర్శకత్వంలో నిర్మితమైన చిత్ర ప్రమోషన్‌లో భాగంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్‌తో కలిసి నిహారిక హాజరయ్యారు. యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే యువ దర్శకుడు వంశీ దర్శకత్వంలో యువత ప్రాధాన్యతా చిత్రాన్ని తాను స్వయంగా నిర్మిస్తున్నట్టు నిహారిక పేర్కొన్నారు. ఈ సందర్భంగా తమకు సహకరించిన ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నా కూతురితో సమానమైన నిహారిక నిర్మాణ సారథ్యం వహించి తాడేపల్లిగూడెం వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఇది మెగా ఫ్యామిలీ తాడేపల్లిగూడెంకి ఇచ్చిన గౌరవంగా భావిస్తున్నామన్నారు.

అటవీశాఖకు కొండచిలువ అప్పగింత

ఉండి: గ్రామంలో సంచరిస్తున్న ఏడడుగుల కొండచిలువను గ్రామస్తుల సహాయంతో పంచాయతీ అధికారులు అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలో ప్రజలకు లభ్యమైన కొండచిలువ సంరక్షణకు అటవీశాఖ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎండి అబ్దుల్ బారి తెలిపారు. ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి కాళీపట్నం పవన్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారి సైదాడ చిన్నారావు అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ ప్రాంతానికి చేరిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మీడియాతో మాట్లాడుతూ మహదేవపట్నం గ్రామంలోని పెద్దపేట వాలీబాల్ కోర్టు దగ్గర నెట్లో ఏడడుగుల పొడవున్న భారతీయ కొండచిలువ దొరికిందనే సమాచారంతో మహదేవపట్నం గ్రామానికి చేరుకున్నామని తెలిపారు. ఈ అంశాన్ని ఉన్నతాధికారులకు తెలియపరిచి కొండచిలువను సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వార్డు మెంబర్ జోగిరెడ్డి మృతి

పెనుమంట్ర : మండల వైసిపి నాయకుడు, మార్టేరు గ్రామ పంచాయతీ 4వ వార్డు సభ్యులు కర్రి జోగిరెడ్డి(50) శుక్రవారం ఉదయం ఆకస్మికంగా మృతి చెందారు. గ్రామాభివృద్ధి, పార్టీ కార్యక్రమాలలో చురుకైన పాత్ర వహించిన జోగిరెడ్డికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతికి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, జెడ్‌పిటిసి గౌరీ సుభాషిణి, సర్పంచి మట్టా కుమారి, వార్డ్ మెంబర్లు సంతాపం వ్యక్తం చేశారు.

ఎస్ఆర్‌కెఆర్‌కు అరుదైన గౌరవం

భీమవరం టౌన్: విదేశాల్లో చదువుకునే విద్యార్థుల కోసం భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న జిఆర్ఇ, టోఫెల్, ఐఇఎల్‌టిఎస్ వంటి పరీక్షలు, సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థులకు చక్కని శిక్షణ అందించడం వల్ల ఇటిఎస్ ఇండియా సంస్థ ఎస్ఆర్‌కెఆర్‌కు ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.మురళీకృష్ణం రాజు చెప్పారు. శుక్రవారం కళాశాల మేనేజ్మెంట్ మీటింగ్ హాల్‌లో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఇటిఎస్ ఇండియా ప్రతినిధి వంశీకృష్ణ, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ, నిశాంత్ వర్మకు ఈ ప్రశంసా పత్రాన్ని అందించారు.

టిడిపి గ్రామ అధ్యక్షుడు ఏడుకొండలు సస్పెన్షన్

మొగల్తూరు : టిడిపి గ్రామ అధ్యక్షుడు బసవని ఏడుకొండలను సస్పెండ్ చేస్తూ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. ఏడుకొండలు గతంలో కుడా ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. అతను మారతాడని సస్పెండ్ చేయకుండా అవకాశం ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీ విధివిధానాలు పాటించకుండా అతనిలో ఏవిధమైన మార్పు లేకుండా పార్టీ క్రమశిక్షణ చర్యలు దాటి రెండో పర్యాయం కూడా పార్టీని దిక్కరించి పార్టీని, ఇన్‌ఛార్జిపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. దీనిపై పార్టీ ఏడుకొండలపై క్రమశిక్షణ చర్యలు చేపట్టిందని నాగరాజు తెలిపారు.

కేన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లుకు చెందిన మండెల వెంకటలక్ష్మి(45), బ్రెస్ట్ కేన్సర్‌తో బాధపడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ పాలకొల్లు కన్వీనర్ పి.బుద్ధరాజు ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకటరామరాజు దృష్టికి తీసుకుని రాగా ఆయన వెంటనే స్పందించి రూ.10 వేల చెక్కును పంపించారు. ఈ చెక్కును పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ ఉపాధ్యక్షులు చేకూరి సూరిబాబు రాజు, వేగేశ్న బదరి నారాయణరాజుల చేతులమీదుగా అందజేశారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రిపాలు పట్టించాలి


పాలకోడేరులో పోషకాహారం కిట్లు అందిస్తున్న సిడిపిఒ వాణి విజయ రత్నం

ఆచంట: అప్పుడే పుట్టిన శిశువుకు మొదటి వ్యాధినిరోధక టీకాగా తల్లిపాలు విధిగా పట్టించాలని డాక్టర్ పావని అన్నారు. ఆచంట పంచాయతీ పరిధి కానుపోతు గుంట కొడమంచిలి గ్రామాలలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పావని, ఐటిడిఎస్ అధికారి కృష్ణకుమారిలు పాల్గొని మాట్లాడుతూ పుట్టిన శిశువుకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు ఆహార నియమాలు, తల్లిపాల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనతకు గురికాకుండా ఉండేందుకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం ఇరువురూ మాట్లాడుతూ శిశువుకు పుట్టిన గంటలోపు తల్లిపాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలంబ, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వీరవాసరం: బిడ్డకు తల్లి ముర్రిపాలు పట్టడం ద్వారా వారి జీవితకాలమంతా ఆరోగ్య రక్షణగా ఉంటుందని సూపర్‌వైజర్ వి.కనకమహాలక్ష్మీ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం పెదపేట అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. తల్లిపాలలో ఉండే వ్యాధి నిరోధక శక్తి వల్ల పిల్లలకు అనారోగ్యాలను తట్టుకునే శక్తి వస్తుందన్నారు. ఆరు నెలల వరకూ బిడ్డకు తల్లిపాలు ఇస్తూ అనుబంధ ఆహారం తినిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ ఎ.దేవదాస్, ఎఎన్ఎం.దుర్గాభవాని, ఎంఎస్‌కె.పుష్పరాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పి.నాగరత్నం, ఎ.శాంతకుమారి, గంగాభవాని, జెస్సిరాణి, వర్కర్‌లు పాల్గొన్నారు.

పాలకోడేరు : తల్లిపాలే బిడ్డకు అత్యంత శ్రేష్టకరమని ఐసిడిఎస్ సిడిపిఒ వాని విజయరత్నం సూచించారు. పెన్నడ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహిచారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా వుంటారన్నారు. తల్లి పాలు ఇవ్వడం వల్ల బిడ్డ ఆరోగ్యంగా, చురుకుగా వుంటారని తెలిపారు. పెన్నాడ పిహెచ్‌సి వైద్యాధికారి లీలా లక్ష్మి మాట్లాడుతూ ఎటువంటి అపోహలకు పోకుండా బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలని, తద్వారా ఇరువురి ఆరోగ్యాలకు ఎటువంటి డొకా ఉండదని చెప్పారు. అనంతరం గర్భవతులు, బాలింతలకు పోషకాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి, ఎంఎల్‌హెచ్‌పిఎస్, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది, గర్భవతులు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

గణపవరం: ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరుగుతున్న తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గణపవరం మార్కెట్‌లో అంగన్వాడీ కేంద్రం సరిపల్లి, పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గణపవరం పిప్పర ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు పి.సంతోష్, పి.సురేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ పుట్టిన గంటలోపు తాగిస్తే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. దీని వల్ల పిల్లలకు వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో గణపవరం కమ్యూనిటీ హెల్త్ అధికారి జాలాది విల్సన్ బాబు, పిప్పర ఎంపిఇహెచ్ఒ ఎం.వెంకటేశ్వర్లు, పిప్పర ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ భవాని పాల్గొన్నారు.

పాలకొల్లు రూరల్: మండలంలోని జొన్నలగరువు గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్.మంగ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డల పాలిట వరం అన్నారు. శిశువు పుట్టిన అర గంట లోపే తల్లి పాలు ఇవ్వాలని సూచించారు. ఆరు నెలల వరకు తల్లి పాలను మాత్రమే ఆహారంగా బిడ్డకు ఇవ్వాలని, ఏడవ నెల నుంచి తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం ఇవ్వాలని మంగ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలింతలతోపాటు అంగన్వాడీ టీచర్ కె.విజయ్ కుమారి, కె.సత్య, ఎన్.కుసుమ రాణి పాల్గొన్నారు.

పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలు గంటలోపే పట్టించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుజాత రాణి అన్నారు. లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ అధ్యక్షతన సిడిపిఒ సిహెచ్.ఇందిరా పర్యవేక్షణలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ తల్లిపాలలో కొలాస్ట్రం అనే పదార్థం ఉండడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిగాను, తెలివితేటలు పెంపొందించుటకు వ్యాధుల నుంచి రక్షించుటకు ఉపయోగపడతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.నవ్య జీవన్, పిహెచ్ఎన్ పి.ఎలిజిబెత్, సూపర్వైజర్స్ సత్యవేణి పాల్గొన్నారు.

పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

కాళ్ల: తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమని ఆకివీడు ప్రాజెక్ట్ కాళ్ల సెక్టార్ సూపర్‌వైజర్ కె.సూర్య కుమారి అన్నారు. బొండాడ పేట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. కాళ్ల సెక్టార్ సూపర్‌వైజర్ కె.సూర్య కుమారి మాట్లాడుతూ గర్భిణులు డెలివరీ అయిన గంట లోపే బిడ్డకు ముర్రుపాలు పట్టాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జివివి.మధుసూధన్, పంచాయతీ గ్రామ కార్యదర్శి చెన్ను సుజాత పాల్గొన్నారు.

ఉండి: ముర్రిపాలతోనే చిన్నారులకు ఆరోగ్యమని, రోగ నిరోధక శక్తి లభిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఒ వాణి విజయరత్నం అన్నారు. ఉండి మండలం చిలుకూరు గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.నిర్మల అధ్యక్షతన, పాందువ్వ గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముర్రిపాలు బిడ్డకు మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా అని, విటమిన్ ఎ ఉండి పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరవాసరం : అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ మహాలక్ష్మి

ఆకివీడు : తల్లి పిల్లలకు పాలు ఇవ్వటం వల్ల తల్లిపాలలో ఉండే కొలెస్ట్రాం ప్రోటీన్ పిల్లలకు అనారోగ్య సమస్యలు ఏర్పడకుండా కాపాడుతుందని ప్రముఖ గైనకాలజిస్ట్ కె.నవీన వివరించారు. పిల్లలకు ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా ఉంటాయని, వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఆమె వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ వి.ప్రశాంత్ కుమార్, డాక్టర్ రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.

యలమంచిలి: మండలంలోని చింత దిబ్బ, కనకాయలంక గ్రామాల్లో మిషన్ శక్తి, బేటి బచావో, బేటి పడావో, తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఒ పి.నాగరత్నం హాజరై బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి, అప్పుడే పుట్టిన బిడ్డలకు తల్లిపాల ప్రాముఖ్యతపై వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు సి.సుగుణవతి, మద్దా శ్రీనివాసరావు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యాన విద్యార్థికి నగదు అందజేత


చెక్కును అందిస్తున్న కొవ్వలి ట్రస్టు సభ్యులు

నరసాపురం: నరసాపురం రాయపేటకు చెందిన కేసరి యోక్షిత్ బాబి గుంటూరు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నారు. కరోనా సమయంలో అతని తండ్రిని కోల్పోవడంతో తల్లి టైలరింగ్ చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇప్పుడు అతని తల్లి అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడం వల్ల కొవ్వలి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా, యోక్షిత్ హాస్టల్ ఫీజు నిమిత్తం శుక్రవారం కొవ్వలి ఫౌండేషన్ రెండవ వార్షికోత్సవం సందర్భంగా రూ.20 వేలు కొవ్వలి ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మకాయల నీలిమాదేవి చేతుల మీదుగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ తన తమ్ముడు కొవ్వలి ఫౌండేషన్ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు సుమారు రెండేళ్ల క్రితం ఇదే రోజున ఆయన కుమార్తె చిరంజీవి శ్రియ షణ్ముఖి పుట్టినరోజున కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. విద్య, వైద్యానికి ఆర్థిక ఇబ్బందుల వల్ల బాధపడుతున్న వారిని గుర్తించి ప్రతినెలా వ్యాధుల బారి నుంచి కోలుకునేందుకు మందులు అందిస్తున్నారు. పేదరికం వల్ల చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో అందరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి అవుతుందనే నమ్మకంతో అనేకమంది విద్యార్థులకు సహకారం అందిస్తున్నారు. పెన్షన్ కూడా రాకుండా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల అవసరమైన నిత్యావసర సరుకులు ఇస్తున్నారు. ఎంతో మందిని కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటూ, సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆయన పట్ల గర్వంగా ఉందని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంకు భాస్కర్ నాయుడు, నంద్యాల బాబు, ఆరేటి వేణు, కోటిపల్లి బ్రహ్మానందం, గుగ్గిలపు బుజ్జి బాబు, కోటిపల్లి రాంబాబు, మల్లాడి మూర్తి, రేవు పద్మారావు, నంద రామకృష్ణ, అన్నంనీడి వాసు, అంద్రాజు లక్ష్మణ్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న ఎంఇఒ-2 వెంకటేశ్వరరావు

ఎల్ఇ, హిందూ పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని వేంపాడు గ్రామంలో ఉన్న ఎల్ఇ, హిందూ ప్రాథమిక పాఠశాలను కాళ్ల ఎంఇఒ-2 వేంద్ర వెంకటేశ్వరరావు శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టీని ఆయన పరిశీలించారు. విద్యార్థులచే పాఠ్యాంశాలను చదివారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కోసం పాఠశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు చక్కగా చదువుతున్నారని ఎంఇఒ-2 వేంద్ర వెంకటేశ్వరరావు తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా విద్యార్థుల పురోగతి, లెసన్ ప్లానింగ్, మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానోపాధ్యాయులు వేటుకూరి రవికుమార్ రాజు, బెల్లంకొండ నాగ మురళీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కనకరాజు, వరలక్ష్మి, కిషోర్ పాల్గొన్నారు.

పెద అమిరం గ్రామంలో బ్లీచింగ్ చల్లిస్తున్న వైద్యాధికారిణి సునీత

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - కాళ్ల

వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని కాళ్ల వైద్యాధికారిణి డి.సునీత కోరారు. మండలంలోని కలవపూడి, పెదఅమిరం గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానికులకు ఫ్రైడే డ్రైడే ఆవశ్యకతను వివరించారు. వీధులలో పెరుగుతున్న పిచ్చి మొక్కలను తొలగించి, పలు ప్రాంతాల్లో సున్నం, బ్లీచింగ్ చల్లించే ఏర్పాట్లు చేశామని డి.సునీత వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - ఉండి

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతల సహకారం తప్పనిసరి అని కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి అన్నారు. శుక్రవారం ఉండి మండలం పాందువ్వ గ్రామంలో ఉండి కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ మాదాసి వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు కెవిపిఎస్ మండల కార్యదర్శి మాదాసి గోపి మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులకు, అంగన్వాడీలో చదివే విద్యార్థులకు విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాదాసి గోపి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సత్యవతి, ఆర్‌ఎంపి డాక్టర్ ఎం.ప్రశాంత్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గన్నవరం సీనియర్ సివిల్‌జడ్జి కోర్టులో
O.S. No. 4/2022

Between :
Bank of Baroda, Gannavaram Branch, rep by its Branch Manager, Pogidi Vidya Sagar ..... Plaintiff
And
1) Mr. Penmetsa Venkata Kota Satya Sai Hanuma Subba Raju, S/o Rama Krishna Raju Penumetsa, IAI. House, Sree Sai Veedhi, 4th Lane, Santhi Nagar, Eluru - 534002, West Godavari District.
2) Mrs. Penmetsa Kalyani, W/o Penmetsa Venkata Kota Satya Sai Hanumasubba Raju, Ist House, Sri Sai Veedhi, 4th Lane, Santhi Nagar, Eluru - 534002, West Godavari District.

పై నెంబరు దావా వాది బ్యాంకువారు మీపై దావా బాకీ రు.33,37,101-19 రూ.లకు మరియు వడ్డీ ఖర్చులు వగైరా రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకొనే నిమిత్తం ది. 07-08-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

విజయవాడ.
ది.1-8-2024

ఇట్లు
డాక్టర్ ధారా సత్యనారాయణ
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
డా॥ కిలారు బుచ్చిబాబు రోడ్డు,
మొగల్‌రాజపురం, విజయవాడ - 520010
సెల్ : 9440320435.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT :: HYDERABAD
O.S. No. 2105 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager (Law)&Authorized Officer,
...Plaintiff
And
Sri.M.Narendra Nadh
...Defendant

To
Sri.M.Narendra Nadh, S/o.Sambasiva Rao, Aged about 51 Years, Occ: Employee, R/o.D.No.16-21/A, Bikkinavai Street, Jangareddigudem, West Godavari Dist, A.P-534447.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of 1,88,429-73ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 08-08-2024.

In case of your failure to attend before the Court on 08-08-2024 at 10-30 A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు, అమలాపురం
O.S. No. 22/2023

Between:
శిష్ట్లా వెంకట సుబ్రహ్మణ్యం -వాది
AND
శిష్ట్లా వెంకట రమణ అండ్ అదర్స్ -ప్రతివాదులు

పేపరు ప్రకటన

D-1: శిష్ట్లా వెంకట రమణ, S/o. late వెంకట సత్య రంగారావు, హిందు, హౌస్ వైఫ్, డో.నెం. 17-21-26/24, శ్రీ సాయిదుర్గ టవర్స్, వేమవరం ఏరియా, ఉంద్రాజవరం రోడ్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా.
D-2: శిష్ట్లా ప్రవంతి, D/o. late వెంకట సత్య రంగారావు, హిందు, Inam, -do-, -do-, -do-.
D-3: శిష్ట్లా ప్రవల్లిక, D/o. late వెంకట సత్య రంగారావు, హిందు, Inam, Inam, -do-, -do-, -do-
D-10: వస్మా రమేష్, S/o. సత్యనారాయణ, హిందు, Cultivation, డో.నెం. 5-182, బోడసకుర్రు, అల్లవరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నంబరు దావాలో O.S. 22/2023 లో ప్రతివాదులు అయిన D1 to D3 మరియు D10 మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీకు అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం D1 to D3 మరియు D10 ప్రతివాదులు అయిన మీకు పేపరు ప్రకటన వేయమని శ్రీ కోర్టు వారు ఆర్డరు పాస్ చేసియున్నారు. **వాయిదా 09-08-2024వ తేదీన అయి వున్నది.** D1 to D3 మరియు D10 ప్రతివాదులు అయిన మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని శ్రీ కోర్టు నందు హాజరు కావలెను. లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా: 09-08-2024, సమయం: 10.30 ని॥లు

K.MALLAPA RAJU
K.S.SRIRAM
Advocates, Amalapuram

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
O.S. No. 446 of 2024

Between:
Union Bank of India [A Govt. of India undertaking]
[Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr.Manager(Law) &Authorized Officer,
...Plaintiff
And
Smt.A V Mangatayaru
...Defendan

To
Smt.A V Mangatayaru, W/o.P SV Prasad, Aged Major, Occ: Business, R/o.C/o Satya Srinivasa Traders, Kapulapeta, Opposite of SBI ATM, West Godavari Andhra Pradesh-534199.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs. 2,86,498.43ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 19-08-2024.

In case of your failure to attend before the Court on **19-08-2024** at **10-30** A.M. either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T. Bhagya Raju & Associate
Advocates
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts,
Opp: R.S.Brothers, Chandanagar,
Gangaram Village, HYDERABAD-50

NOTICE
మహారాజశ్రీ కొవ్వూరు IXth Addl. District Judge వారి కోర్టులో
I.A. 578/2019, A.S. /2019

Between:
పిటీషనరు (అప్పిలెంటు):
శ్రీ యంత్రప్రగడ అబ్బులు
AND
రెస్పాండెంట్లు:
శ్రీ చేకూరి పద్మనాభం (died), etc.,
To:
12) Smt. Geddam Jamuna, W/o. Rajesh, Karakatla, Tadepalligudem
20) Smt. Relangi Durga, W/o. Veera Venkata Satyanarayana, Near Sangam Office, Akkayyapalem, Door No. 45-33-34, Vizag.

పై నెంబరులోని పిటిషనరు అప్పీలు దాఖలు చేయుటలో జరిగిన 45 రోజులు ఆలస్యమును Condone చేయించమని పై నెంబరు పిటీషను దాఖలు చేసినందున సదరు పై పిటీషనుపై 12, 20 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల మీరు **ది. 13-08-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియపరచుకొనవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించడమగును.

మద్దిపాటి శ్రీనివాస్
అడ్వకేట్, కొవ్వూరు

పాస్‌పోర్టు పోయినది

గెడ్డం లలితకుమారి, భర్త: భీముడు (లేటు) అను నేను నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నంబర్: S 1589099 గల పాస్‌పోర్టు ది.31-07-2024వ తేదీన జిరాక్స్ తీయించుకునే నిమిత్తం తణుకు మండలం, వేల్పూరు గ్రామములోని మాఇంటి వద్ద నుండి గ్రామ మెయిన్ సెంటర్‌లో గల జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి చూచుకొనగా నా పాస్‌పోర్టు కనబడలేదు. మార్గ మధ్యలో ఎంత వెతికినా దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

గెడ్డం లలితకుమారి
భర్త: భీముడు (లేటు)
డోర్ నెం. 22-74
పాతమాలపల్లి, వేల్పూరు
తణుకు మండలం, ప॥గో॥జిల్లా
సెల్: 99593 85427

పబ్లిక్ నోటీసు

నా క్లయింటుకు ఏలూరుజిల్లా, నూజివీడు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, నూజివీడు రెవిన్యూ మండలం, నర్సుపేట గ్రామ పంచాయితీ పరిధిలో చేరిన నర్సుపేట గ్రామ **ఆర్.యమ్.నెం. 34 దాఖలా** చ.గ.484 నివేశన స్థలం యిందలి డోర్ నెంబర్ 1-30, **అసిస్మెంట్ నెం.30రు** గల ఆర్.సి.సి.డాబా ఇల్లు **ది. 16-09-2023వ తేదీన** నూజివీడు రెవిన్యూ మండలం, నర్సుపేట గ్రామ కాపురస్తులు మరియు నా తండ్రి గారైన **బొల్లిగర్ల రామచంద్రరావు** వద్ద నుండి దాఖలుపొంది నూజివీడు సబ్ రిజిస్ట్రారువారి యిలాకా **దాక్యూమెంటు నెం. 9024/2023రుగా** రిజిష్టరుకాబడి, తదాది నా సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో అనుభవించుచున్నాడు.

అట్టి క్రమంలో నా క్లయింటు **ది. 31-07-2024వ తేదీన ఉదయం సుమారు గం॥ 9-00ల** సమయంలో సదరు పై తెలిపిన **దాక్యూమెంటు నెం. 9024/2023రు** గల ఓరిజినల్ దస్తావేజును సంచిలో పెట్టుకొని నా క్లయింటు తన ఇంటి వద్ద నుండి నూజివీడు పట్టణంలోని మైలవరం రోడ్డులో గల జిరాక్సు షాపు వద్దకు వెళ్ళగా, దారి మధ్యలో సదరు సంచి ఎక్కడో జారీ క్రింద పడిపోయినది. దానిపై నా క్లయింటు వచ్చిన దారిలో మరియు ఆ చుట్టు ప్రక్కల వెతికి చూసినప్పటికి సదరు దస్తావేజు కనపడియుండలేదు. కావున పై తెలిపిన ఓరిజినల్ దస్తావేజు ఎవరికైననూ దొరికిన యెడల నాకు గాని, నా క్లయింటుకు గాని, అందజేయగలరు.

నక్కనబోయిన మురళీకృష్ణ
నూజివీడు — న్యాయవాది
తేది:02-08-2024 — నూజివీడు
సెల్: 80082 98491

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) తణుకు, ప.గో.జిల్లా వారి కోర్టులో
ఐ.పి.నెం. 23/2024 (క్రెడిటార్ ఐపి)

బిట్వీన్:
సబ్బరపు సత్యనారాయణ -పిటీషనరు/క్రెడిటార్
మరియు
రాకుర్తి శ్రీనివాస్ వగైరా ...రెస్పాండెంట్స్

పిటీషనర్ తరుపున దాఖలు చేసిన జనరల్ నోటీసు :

పిటీషనర్‌కు బాకీ వున్న రాకుర్తి శ్రీనివాస్ ను ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని, వారు నిమ్మల సూర్యచంద్రరావు పేర్న వ్రాసిన **ద.నెం. 4300/2024 రు** రద్దు వగైరా పరిహారాలు కోరుచూ **ది ప్రొవెన్షియల్ ఇన్‌సాల్వెన్సీ యాక్ట్ సెక్షన్లు 6 (ఎ), 9** క్రింద ఐ.పి దాఖలు చేయగా శ్రీ కోర్టువారు జనరల్ నోటీసు ఆర్డరు వేసినందున, పై గ్రంథంలో ఎవ్వరికి ఎట్టి అభ్యంతరములున్ననూ శ్రీ కోర్టు వారికి తెలియజెప్పని ఎడల పరోక్షంలో ఐ.పి. తీర్మానం జరుగునని యావన్మందికీ తెలియజేయడమైనది. ఐ.పి వాయిదా **తేది.30-08-2024.**

శ్రీ మద్దిపాటి రాజశేఖర్
తణుకు — అడ్వకేట్
తేది:31-07-2024 — తణుకు
Cell: 94901 71419

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ తణుకు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P.No. 24/24

Between:
పాలకోడేటి మురళి, S/o. రామలింగేశ్వరరావు, సా॥ గుమ్మంపాడు. ..పిటీషనర్
మరియు
1. వాసిరెడ్డి సతీష్‌రెడ్డి S/o. నరసింహారెడ్డి, విజయనగరం.
2. బుద్దాడ విషాలాక్షి, W/o. సోమేశ్వరరావు, అనకాపల్లి. ...రెస్పాండెంట్స్

పిటీషనర్ వేయించిన ప్రకటన :

పై నెంబరు పిటీషనులోని పిటీషనర్ అయిన పాలకోడేటి మురళి, S/o. రామలింగేశ్వరరావు, సా॥ గుమ్మంపాడు తనను **In solvent** గా **Declare** చేయించవలసిందిగా కోరుచూ పై కోర్టు నందు పిటీషనర్, పిటీషన్ దాఖలు చేసుకొన్నందున గుమ్మంపాడు ప్రజలకు గాని, యావత్ మంది ప్రజానికానికి గాని, సదరు పిటీషన్ పై ఏ విదమైన అభ్యంతరం వున్ననూ **ది.30-08-2024వ తేదిన ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్‌గారి ద్వారా గాని, హాజరై మీ ఆక్షేపణలు లికిత పూర్వకంగా తెలియపర్చుకోగలరు. లేని ఎడల పిటీషనర్ తరుపు పరోక్షంగా తీర్మానించబడునని ప్రజానికానికి తెలియపరుచుచున్నాము

G.N.V.S.CH.Y. PRASAD
Advocate,
తణుకు — Tanuku
తేది:31-07-2024 — Cell: 77992 35999
Cell: 92480 11366